## కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించిన ఏసిపి నర్సింలు

**మర్కుక్, జూన్ 12 (ప్రభాతవార్త):** మండలకేంద్రం మర్కుక్‌లో గల కొండపోచమ్మ సాగర్‌ను ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన గజ్వేల్ ఏసిపి నర్సింలు గురువారం గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రాజెక్టుపై పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండపోచమ్మ ప్రాజెక్టు వద్ద ఫోటోలు, వీడియోల కోసం లోతు తెలియకుండా నీటిలోకి దిగి ప్రాణాలు పోగొట్టుకోవద్దని తెలిపారు. సరదా కోసం ప్రాజెక్టుల్లోకి ఈతకు వెళ్ళకుండా పిల్లల తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు వద్ద కూడా పెట్రోలింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పండుగ దినాలు, సెలవు రోజుల్లో ప్రాజెక్టు వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్ళవద్దని సూచించారు. ప్రతి శనివారం, ఆదివారం ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి : కెవిపిఎస్

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 12, ప్రభాతవార్త:** ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు..గురువారం సంగారెడ్డి లోని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని అన్నారు.. నర్సరీ నుండే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్నాయని అన్నారు.. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూన్ 14,15 తేదీల్లో సంగారెడ్డిలో జరిగే సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా నాయకులు జయకుమార్ రజనీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న మంత్రి

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త :** ప్రభుత్వం విద్య కోసం అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని..డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి కెజిబివి పాఠశాలను ఆయన గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో లక్ష్యాన్ని నిర్దేశించుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన ఆహారం అందిస్తుందని తెలిపారు.చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. సిఎంతోసహా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### మంత్రి వాకిటి శ్రీహరిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి సన్మానిస్తున్న నాయకులు

**కొమురవెల్లి, జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర కేబినెట్‌లో పశుసంవర్థక, యువజన క్రీడాల శాఖ నూతన మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరిని జనగామ కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మల్లికార్జునస్వామి లడ్డు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో జనగామ డిసిసి ఉపాధ్యక్షులు గంగం నర్సి రెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మద్దురూ,దూళ్‌మిట్ట మండల పార్టీ అధ్యక్షులు, చేర్యాల ఎఎంసి వైస్ చైర్మన్, నాయకులు సాయిలుగౌడ్, జీవన్‌రెడ్డి, రంగు శంకర్, శ్రీనివాస్, ఎల్లం యాదవ్, రవి, సార్ల లింగం, చింతల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రైతన్నలకి అండ గా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని అదనపు కలెక్టర్ నగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచనలు సలహాలతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరుగుతుందని ముగింపు దశలో కొనుగోలు ప్రక్రియ ఉందని తెలిపారు. గత ఏప్రిల్ 18వ తేదీన జిల్లాలో సన్న రకంకి 92 దొడ్డు రకం కి 406 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు మొత్తం 498 కేంద్రాల ద్వారా 3,19,460,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని.701కోట్ల రూపాయలు రైతుల ఖాతా లో జమచేశామన్నరు.488 సెంటర్లు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందన్నారు. జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు తీసుకొన్న చర్యల గురించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు.. ముందస్తుగా ఏర్పాట్ల పైన తగిన శిక్షణ ఇచ్చాం అన్నారు.రైతులకు సరిపడా టార్పలిన్లు అందజేశాం అని చెప్పారు.జిల్లా స్థాయి అధికారులు నేరుగా కొనుగోలు కేంద్ర ఇంచార్జులతో ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ, క్షేత స్థాయి పరిశీలన జరిగిందన్నారు. వాట్సప్ గ్రూపులో రోజువారీగా వాతావరణ సూచనలు చేస్తూ రైతులను అప్రమత్తం చేసాం అని పేర్కొన్నారు.ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా సంబంధిత మండల తహసిల్దార్ నుంచి మొదలుకుని జిల్లా స్థాయి అధికారులు కేంద్రాలు సందర్శించి ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా తగు ఆదేశాలు ఇచ్చాం అని తెలిపారు.

## సిర్గాపూర్‌లో పూర్తయిన సోషల్ ఆడిట్

### -27 గ్రామాల్లోని పనులపై నివేదికలు

**సిర్గాపూర్, జూన్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో గురువారం మండలంలోని 27 గ్రామ పంచాయితీల్లో కొనసాగిన ఉపాధి హామి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ పీడి బాలరాజ్, డివిఒ నాగేశ్వర్‌రావు, నారాయణఖేడ్ ఎపిడి రాజు, ఎస్‌టిఎం సాతు, ఎంపిడిఒ మల్సూర్ నాయక్, ఎంపిఒ, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆడిట్ బృంధం సభ్యులు పాల్గొన్నారు.

### అంతారం పాఠశాలలో...

మండలంలోని అంతారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం యూనిఫామ్ ధరించి సంకలకు బ్యాగులు వేసుకుని ఆనందోత్సవాలో బడిబాట పట్టారు. పాఠశాలకుచేరుకున్న విద్యార్థులకు పూలు చల్లుతూ ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించారు.



ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న దృశ్యం

## ఇల్లు లేని ప్రతీ ఒక్కరికీ

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

### ఇల్లు కట్టుకునే స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారలోన్లు.. రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్కన్నపేట, జూన్ 12 , ప్రభాతవార్త**

ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని రేగొండ గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఇంగ్లీష్ మీడియం బోధన అందిస్తున్నామన్నారు. నాలుగు దశాబ్దాలుగా మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సింగిపాక మల్లవ్వకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా వారి ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరై ఇల్లు కట్టుకునే స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా 1 లక్ష రూపాయల లోన్ మంజూరు చేస్తామన్నారు. మంజూరయ్యే లోన్‌తో ఇండ్ల పనులు ప్రారంభించుకోవాలని చెప్పారు. ఇల్లు నిర్మాణానికి కావాల్సిన 8 ట్రాక్టర్ల ఇసుకను ప్రభుత్వం లబ్ది దారులకు ఉచితంగా ఇస్తుందన్నారు. మొదటి విడతలో ఇళ్లు రానివారు బాధపడవద్దని మరో రెండు నెలల్లోనే నియోజకవర్గానికి మరో 3500ఇళ్లు రాబోతున్నాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మార్కెట్‌కమిటీ చైర్మెన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో రాంమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ తదతరులు ఉన్నారు.



కెజివిబి పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులతోతో మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి

### కాలంతోపాటు విద్యా విధానం మారాలి

**హుస్నాబాద్ రూరల్, జూన్ 12, ప్రభాతవార్త**

మారుతున్నకాలానికి అనుగుణంగా విద్యార్థులకు విద్యా బోధన మారలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ యంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మహిళా శిశు, వికలాంగుల వయోవృద్ధుల శాఖ జిల్లా సాధికారత కేంద్రం-భేటీ బచావో.. బేటీపడావో, నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులను బట్టి విద్యార్థులు కంప్యూటర్ విద్యను అనుభవిస్తూ వారి నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, ఎఎంపి చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ బంక చందు, ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, సీనియర్ నాయకులు చిత్తారి రవి పద్మ, అక్కు శ్రీనివాస్, వల్లపు రాజు, పున్న సదితో పాటు తదితరులు ఉన్నారు .



ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తున్న రోహిత్ రావు

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

**చిన్నశంకరంపేట, జూన్ 12,ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావ్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో రాదేశం కళ్యాణ మండపంలో 420 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందించారు. అనంతమైన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. విద్య వైద్యం ప్రధాన అజెండాగా చేసుకుని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని రామాయంపేట ప్రధాన రహదారిలో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడి గణేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను ఎమ్మెల్యే రోహిత్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి మాణిక్యం, ఎంపీడీవో దామోదర్, గోపాల్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ,రాజిరెడ్డి,కోడూరి రమేష్‌గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### బోనం ఎత్తిన ఎమ్మెల్యే...

మండల పరిధి మిర్జాపల్లిలో పోచమ్మ దేవతకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. పోచమ్మతల్లి దయతో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



ఇళ్ల నిర్మాణానికి భూమి పూజచేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

## బేగంపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం

### -పూజలు చేసి ప్రారంభించిన అదనపు కలెక్టర్

**కంది, జూన్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బేగంపేటలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఈ మాధవరెడ్డి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరుపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఏఈ మేగనాథ్, పంచాయితీ కార్యదర్శి తారాబాయి, మాజీ ఉప సర్పంచ్ ఈదులకంటి మహేష్‌గౌడ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు రాంసింగ్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్, రహమత్, వేణుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, షకీల్,చోటే తదితరులు పాల్గొన్నారు.

### జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**హత్నూర జూన్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సుందరమ్మ దేవాలయంలో గురువారంజరిగిన ఉత్సవాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నాయకుల పిలుపు మేరకు హాజరై ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నాయకులు



మాట్లాడుతున్న సందబోయిన ఎల్లయ్య

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### -సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, జూన్ 12 (ప్రభాతవార్త):** రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, కల్తీ విత్తనాలు అమ్ముతున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలో సిపిఎం మండల కమిటీ సమావేశం బండ్ల స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ అవసరమైన అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, యూరియా కొరత నివారించాలన్నారు. అలాగే మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీలు ఇవ్వలేదని, మల్లన్నసాగర్ ముంపు గ్రామాలు వచ్చి ఆరు సంవత్సరాలు దాటినా సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. బకాయిపడిన గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను ఇవ్వాలని, ప్రభుత్వం వాటిపై చొరవ చూపాలన్నారు. దేశ వ్యాప్తంగా కార్మిక కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక వర్గం జులై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీగా పూర్తిస్థాయి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఐలయ్య, రాజు, స్వామి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జల్‌గారికేరిలో అంగన్‌వాడీ బాట

**సదాశివపేట, జూన్ 12, ప్రభాతవార్త:** పట్టణంలోని జల్‌గారి కేరి వాడలో గురువారం అంగన్‌వాడి టీచర్ ప్రవీణ, పుకట్‌నగర్ అంగన్‌వాడి టీచర్ సంగీతల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మానెమ్మ పాల్గొని చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేరేలా తమ వంతు కృషి చేయాలని సూచించారు. చిన్నారులకు ఆట పాటలతో చదువు అర్థమయ్యేలా నేర్పించాలని వివరించారు. పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



ఎండు గంజాయి పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## ఎండు గంజాయి పట్టివేత

**మునిపల్లి, జూన్ 12(ప్రభాతవార్త):** మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద గురువారం జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎండు గంజాయిని పట్టుకున్నారు.టాస్క్‌ఫోర్స్ పోలీసులు కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నవీన్‌చంద్ర ఆదేశాల మేరకు గురువారం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. వాహనాల తనిఖీలో కర్ణాటకకు చెందిన ఆర్టీసి బస్సులో బీదర్ నుండి ఎండుగంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్న నారాయణపూర్‌కు చెందిన మనీని అదుపులో తీసుకుని అతడి నుంచి 400 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనపరుచుకుని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించామన్నారు. అదేవిధంగా గోవా నుండి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తుండగా వివిధ బ్రాండ్‌లకు సంబంధించిన 5.190లీటర్ల ట్యాక్స్ చెల్లించని మద్యంను స్వాధీన పరుచుకుని తదుపరి చర్యల నిమిత్తం సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్టు వారు తెలిపారు. ఈ దాడిలో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు హనుమంతు, అనుదీప్, శ్రీనావాస్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**మునిపల్లి,జూన్ 12(ప్రభాతవార్త):** మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దచెల్మెడలో ప్రైవేటు బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందినట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని పెద్దచెల్మెడ గ్రామానికి చెందిన చాకలి దుర్గయ్య(60) పత్తి చేనులో ఫెస్టిసైడ్ మందుల కోసం గురువారం ఉదయం గ్రామంలోని ఫెర్టిలైజర్ దుకాణంకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా సొసైటీ ఆఫీసుకు ఎదురుగా గల రోడ్డుపై నుంచి ఎంఆర్‌ఫ్‌కు సంబందించిన టిఎస్07యూఈ4739 నెంబరు గల బస్సు డ్రైవరు అతివేగంగా నడుపుతూ వెనుక నుంచి దుర్గయ్యను ఢీకొట్టాడు. అతడి దోవతి బస్సుకు చిక్కుకునడంతో బస్సు కొంతదూరం దుర్గయ్యను ఈడ్చుకెళ్లగా అతని తలకు,ఛాతికి బలమైన గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన దుర్గయ్యను కొడుకు నాగరాజు చికిత్స నిమిత్తం సదాశివపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డిలోని బాలాజి హస్పిటల్‌కు తరలించాడు.చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు ఆయన తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## కుక్కల దాడిలు గొర్రెలు మృతి

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 12, ప్రభాతవార్త:** వీది కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలో చిట్టాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన ఎర్ర దేవయ్య గొర్రెల కాపరి, వీరి జీవనాధారం గొర్రెల పెపకం. ప్రతి రోజు మాదిరిగానే ఈ రోజు తమ మందలో నుండి గొర్రెలను మేపడానికి గ్రామ శివరులో ఉన్న మైదానంలో తీసుకు పోయి తిరిగి సాయంత్రం గొర్రెల కొట్టంలోకి తీసుకు వచ్చారు. గొర్ల కొట్టంలో ఎవరు లేక పోవడంతో గొర్ల మందపై వీది కుక్కలు ఒక్కసారిగా దాడికి దిగడంతో మూడు గొర్లు అక్కడి కక్కడే మృతి చెందాయి. మందలో గొర్ల అరుపు విన్న చుట్టు పక్కల గొర్ల కాపరులు కుక్కలను అక్కడ నుండి తరిమేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.



మృతి చెందిన గొర్రెలు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో జూన్ 12, ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏడాది వన మహోత్సవాన్ని చేపట్టిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరబాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటేకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఎఫ్ఓ జోజితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగంగా కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు, ఆర్డీఓ జయచంద్రరెడ్డి, మనోహరాబాద్ ఎంఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణమూర్తి,తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి మనోహరాబాద్ ఎంపీవో శ్రీనివాసరెడ్డి, ఏపిఓ ఆదినారాయణ, ఐటీసీ పరిశ్రమ యజమానులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

### విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలి...

**శివ్వంపేట, జూన్ 12 (ప్రభాతవార్త) :**

విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా జూనియర్ కాలేజీ నిర్వహణకు రెండు గదులు అవసరం ఉన్న పక్షంలో పరిశీలించడం జరిగిందని, ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి బుచ్చ నాయక్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ మాధవి,ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న దృశ్యం

## మూలా నక్షత్ర విశేష పూజలు

**వర్గల్, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీ విద్యాధరి క్షేత్రంలో గురువారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో తెల్లవారుజామున వేద పండితులు మూల ఉత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష అభిషేకము, ప్రత్యేక పూజలు, అలంకరణ, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా

### -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్



మార్కెట్ కమిటి సర్వసభ్య సమావేశం దృశ్యం

**సదాశివపేట, జూన్ 12, ప్రభాతవార్త:** సదాశివపేట మార్కెట్ కమిటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటి చైర్మన్ సడాకుల కుమార్ అన్నారు. గురువారం మార్కెట్ కమిటి సర్వసభ్య సమావేశం చైర్మన్ సడాకుల కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్, మే మాసాల ఆదాయ వ్యయంలపై, మార్కెట్ అభివృద్ధిపై చర్చించామన్నారు. మార్కెట్ కమిటి తరఫున మండలంలోని ఆయా గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు గురించి తీర్మానం చేశామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్లు పట్లోళ్ల శివకుమార్, చిరంజీవి, మధుకర్‌రెడ్డి, శైలేందర్‌రెడ్డి, యూసుఫ్, నరేందర్ గౌడ్, కళాశాతి, సోమ్లా, కొత్తలక్ష్మణ్ కుమార్, కొమ్మ రమేష్, సీఏసి చైర్మన్ మాణిక్‌రెడ్డి, మార్కెట్ కమిటి కార్యదర్శి పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసు కవాతు



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీసులు

**జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు పట్టణంలో గురువారం పోలీసులు ప్రత్యేక పోలీస్ ర్యాపిడ్ యాక్షన్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. పట్టణంలోని శాంతినగర్, రామ్‌నగర్, నాగులకట్ట తదితర ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు మనోధైర్యంగా ఉండేందుకు కవాతు ఎంతగానో ఉపయోగపడు తుందని ఎస్ఐ పేర్కొన్నారు.

## పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ల పథకం:ఎమ్మెల్యే



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

**సంగారెడ్డి బ్యూరో జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు 311 మంజూరి పత్రాలను హౌసింగ్ పీడీ మాణిక్యం, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్ల కాలంలో కొంటి సాకులతో కాలం ఎల్ల తీశారే తప్ప, మెదక్ నియోజకవర్గం అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ఇందిరమ్మ ఇల్లు అత్యంత నిరుపేదలకు మంజూరు చేస్తున్నామని సొంతింటి కల నెరవేర్చుకోవాలని తెలిపారు. మెదక్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు పోతుందని తెలిపారు. విద్యా, వైద్యం ప్రధాన అంశాలుగా చేసుకుని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, అందిస్తున్నామన్నారు ఇందుకుగాను రామాయంపేటలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## అంగన్‌వాడీలో ఆట పాటలతో విద్యా బోధన : సిడిపిఓ

శివ్వంపేట, జూన్ 12 (ప్రభాతవార్త) : అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో విద్యా బోధన నిర్వహిస్తున్నామని సిడిపిఓ హేమా భార్గవి అన్నారు. గురువారం శివ్వంపేట, దొంతి, దంతాన్‌పల్లి, కొంతన్‌పల్లి, గ్రామాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటలతో విద్యా బోధన అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తూ పిల్లలకు ఉచిత పుస్తకాలు, ఆట వస్తువులు, యూనిఫామ్స్ పంపిణీతోపాటు పిల్లలకు, గర్భిణీలకు నాణ్యమైన పోషక ఆహారాన్ని అందిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, వసుమతి, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, నవీన, పాల్గొన్నారు.



పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సిడిపిఓ హేమ భార్గవి

# ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పుట్టినిల్లు సిద్దిపేట

### మాజీ మంత్రి హరీష్‌రావు



అమర్‌నాథ్‌కు సరుకులను తీసుకెళ్తున్న లారీని జెండా ఊపి ప్రారంభిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జూన్ 12,ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సిద్దిపేట పుట్టినిల్లు లాంటదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో అమర్‌నాథ్ యాత్రికులకు భోజనం అందించడానికి సరుకుల లారీని పట్టణం లోని శరభేశ్వర ఆలయం ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్నిదానాలకంటే అన్నదానం చాల గొప్పదన్నారు. సిద్దిపేట ఖ్యాతిని గౌరవాన్ని దశ, దిశల వ్యాపింప చేస్తున్న ఘనత సిద్దిపేట వాసులకే దక్కుతుందన్నారు. అమర్‌నాథ్, కేథారి నాథ్ సేవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు విశ్వ వ్యాప్తం అయ్యాయని తెలిపారు. చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయేలా సేవ కార్యక్రమాలు చేపట్ట డం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అమరనాథ్ అన్నదాన సేవ సమితి ప్రతినిధులు చీకోటి మధుసూదన్, కాచం కాశీనాథ్, మాంకాల నవీన్‌కుమార్, ఉప్పల భూపతి, మహేందర్‌రావు, అయిత రత్నాకర్, నందిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**యాదవ జాతి గౌరవాన్ని పెంచే ప్రయత్నం చేయాలి**

యాదవ విద్యార్థులు యాదవ జాతి గౌరవాన్ని పెంచే ప్రయత్నం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్‌లో యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కార అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘాలు మంచిగా చదివే విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పిల్లలను బాగా చదివితేనే వారి జీవితాలతో పాటు కుటుంబంలో వెలుగులు నిండుతాయన్నారు. రాష్ట్ర సర్కారు యాదవులకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి యాదవులకు గొర్లు ఇవ్వలేదు కానీ డీడీలు వాపస్ ఇచ్చారని తెలిపారు. పశుసంవర్ధ ఆసుపత్రుల్లో మందులు లేవన్నారు. పాఠశాలలు ప్రారంభమైన విద్యాశాఖ మంత్రి దిక్కులేదన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చి మన ఊరు మన బడి పథకాన్ని రద్దు చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనిన తెలిపారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్ల వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

### -మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్ ఎదుట ధర్నా

**సదాశివపేట, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతి లేకుండా కొనసాగుతున్న మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం డివైఎఫ్ఐ నాయకులు మండల విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లా డుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ పట్టణంలో మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ప్రయివేటు పాఠశాలలకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పూర్తయ్యాకే ప్రయివేటు పాఠశాలల్లో కొనసాగించాలని నిబంధనలు ఉన్నా పాఠశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. నిబంధనలను తొక్కేస్తూ నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసకుని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల గుర్తింపును రద్దు చేయకుంటే పాఠశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఇవో

**నర్సాపూర్ జూన్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి తారా సింగ్ అన్నారు. గురువారం అన్ని ప్రభుత్వ పాఠశాలలు పున ప్రారంభమైన నేపథ్యంలో నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి తారా సింగ్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తారా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటున్నందున ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందుతుందన్నారు. పాఠశాలలో పున ప్రారంభం రోజునే పుస్తకాలు, యూనిఫామ్ లు ఎంపీపీఎస్ నెంబర్ 2 పాఠశాలలో విద్యార్థులందరికీ మండల విద్యాధికారి తారా సింగ్ అందించడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఎంఈఓ తారా సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అనురాధ,సామ్యానాయక్, పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో పాటు ఎం ఐ సి కోఆర్డినేటర్ సుధాకర్ గౌడ్, సిఆర్పిలు భైరవరెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు..

## శ్మశాన ప్రహరీగోడను నిర్మించాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్12 :** షాద్‌నగర్ పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయిన స్టేడియం వద్ద ఉన్న హిందూ స్మశాన వాటిక ప్రహరీగోడను పునర్నిర్మించాలని కోరుతూ పలు ఆర్యవైశ్య, బ్రాహ్మణ సమాఖ్య,రెడ్డి సంఘం, పద్మశాలి సంఘం, మార్వాడి సంఘం నాయకులుస్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు.

## అద్భుతాలు సృష్టించారు

**నందిగామ, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి,చేగూరు కాంగ్రెస్ సీనియర్ నేత మంకాల శ్రీశైలం అన్నారు. నందిగామ మండలం చేగూరు హైస్కూల్లో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు నగదు నజరానా అందించి శాలువాలతో సన్మానించి అభినందించారు.హెచ్ఎంరాజు రెడ్డి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేగూరు పదవ తరగతి లో మీరు సాధించిన ఫలితాలు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఉన్నాయని ఆయన కితాబిచ్చారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నతలుగా ఎదగాలన్నారు. అనంతరం మొదటి బహుమతి పల్లవికి రూ .10వేలు, ఇందు ద్వితీయ బహుమతి రూ.7.500వేలు, తృతీయ బహుమతి మీనాక్షి రూ.5000వేలు అందజేశారు. ఆవుల శివ,గునుగుర్తి రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షురాలు మంగలి భాగ్య,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## గ్రామదేవతల అమ్మవార్లకు పూజలు చేసిన ఎమ్మెల్యే

**నర్సాపూర్, జూన్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ గ్రామదేవతల జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతా రెడ్డి హాజరై శ్రీ నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ దేవతల అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాలి శ్రీరాములు, గాలి మహేష్, గాలి లింగం, యాదగిరి గ్రామపెద్దలు పాల్గొన్నారు

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత...**

నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల అరవై రెండు వేల రూపాయలు మంజూరు కాగా అట్టి చెక్కులను ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల అధ్యక్ష కార్యదర్శుల నియామకం

**నర్సాపూర్ జూన్ 12, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నియామకం జరిగింది. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్‌గౌడ్ సమక్షంలో నర్సాపూర్ మండల బిజెపి నూతన అధ్యక్షులుగా శ్రీకాంత్‌చారి, ప్రధాన కార్యదర్శులుగా బాల రాజు, యాదగిరిలు నియామకం అయ్యారు. వీరికి బిజెపి మండలాధ్యక్షుడు నీలి నగేష్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించి బిజెపి పార్టీ గ్రామ గ్రామాన పటిష్టవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, మండల సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్, భూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18న చలో ఇందిరాపార్క్ విజయవంతం చేయాలి

**నర్సాపూర్ జూన్ 12, ప్రభాతవార్త:** ఈనెల 18న ఆర్టిజెన్స్ కన్వర్షన్ కొరకు కుటుంబ సభ్యులతో కలిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ బి స్వామి పిలుపునిచ్చారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గెస్ట్ హౌస్ లో నర్సాపూర్ సబ్ డివిజన్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి నర్సింగరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలని జెఏసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామన్నారు. అయినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఈనెల 18న హైదరాబాదులో చలో ఇందిరా పార్క్ కార్యక్రమంలో ఆర్టిజన్ కుటుంబ సభ్యులతో భారీ బహిరంగ సభ నిర్వహించి అదేవిధంగా విద్యుత్ సంస్థ మేనేజ్మెంట్‌లకు ఆర్టిజన్స్ కన్వర్షన్ కోసం సమ్మె నోటీసు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరా పార్క్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ మహేందర్ రెడ్డి, కో కన్వీనర్ నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి మహిళలు సామాజికంగా ఎదగాలి

**కొందుర్గు,ప్రభాతవార్త,జూన్12:**వెనకబడినవర్గాలకు చెందిన మహిళలందరు చైతన్యవంతులై మహిళలందరు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని బీసీసేన మండల విభాగం అధ్యక్షురాలు ఈరాపురం అనిత శేఖర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇంకా మహిళలు వెనకబడి ఉన్నారని, ఇకనైనా మహిళలందరు ఏకతాటి పైకి వచ్చి అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు .గ్రామమహిళాకమిటీ అధ్యక్షురాలిగాబుదోళ్ల లతా గౌడ్, ఉపాధ్యక్షురాలిగాఈశ్వరమ్మ కురుమ, ప్రధానకార్యదర్శిగా రమణి, కార్యదర్శిగా డబ్బా కిష్టమ్మ కురుమ, కోశాధికారిగా కాశమంగమ్మలను ఎన్నుకన్నట్లు ఆమె తెలిపారు .

# పొద్దుతిరుగుడు రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలి

### -మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్



మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, జూన్ 12 (ప్రభాతవార్త):** పొద్దుతిరుగుడు పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రెండు నెలలు గడిచిపోతున్నా ఇప్పటి వరకు డబ్బులు జమ చేయకపోవడం దురదృష్టకరమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్‌లో ఆయన మాటా డుతూ ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతు తన పంటను అమ్మి రెండు నెలలు గడుస్తున్నా ఖాతాల్లో డబ్బులు జమ చేయకపోవడం దారుణమన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ పంట విక్రయించడం ద్వారా మద్దతు ధర పొందవచ్చనుకున్న రైతులకు చేదు అనుభవం ఎదురైందన్నారు. రైతు వద్ద తను పండించిన పంట డబ్బులు మాత్రమే ఉంటాయని, వ్యవసాయ పనులు ప్రారంభమైన సమయంలో విత్తనాలకు, ఎరువులకు కావాల్సిన డబ్బులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో అత్యధిక మంది రైతులు పొద్దుతిరుగుడు పంటను సాగు చేశారని, పంటను కొనే సమయంలో అనేక కొర్రీలు పెట్టినప్పటికీ వాటన్నింటినీ అధిగమించి కొనుగోలు కేంద్రాలలో అమ్మిన రైతులకు తమ పంట ప్రతిఫలాన్ని అందుకోలేకపోయారన్నారు. బడా బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఖజానా ఖాళీ చేస్తున్న ప్రభుత్వ పెద్దలు రైతుల పట్ల ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని ప్రశ్నించారు. అందాల పోటీలు నిర్వహించేందుకు డబ్బులు ఉంటాయి కానీ రైతులు పండించిన పంటకు డబ్బులు ఉండవా అన్నారు. ఒకవైపు వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడం, మరోవైపు పిల్లల బడులు, కళాశాలలు ప్రారంభం కావడంతో రైతులకు విపరీతమైన ఆర్థిక అవసరాలు ఉంటాయని, వెంటనే వారి సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. పేరుకు మాత్రమే ప్రజా ప్రభుత్వమని, రైతు రాజ్యమని గొప్పలకు పోతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేతల్లో మాత్రం శూన్య హస్తాలే చూపిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇచ్చి మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే బోనస్ బోగస్ కాగా రైతులు పండించిన పంట డబ్బుల కోసం ఎదురుచూడాల్సి రావడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో సుమారు 17 కోట్ల రూపాయలు పొద్దుతిరుగుడు పండించిన రైతులకు ప్రభుత్వం బకాయి ఉందని, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని లేనిపక్షంలో రైతులందరినీ ఏకంచేసి పెద్దఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, పాల రమేష్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, బ్యాగరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏడేళ్లకు తెరుచుకున్న బడి

**మర్కుక్, జూన్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల గత ఏడు సంవత్సరాల క్రితం పిల్లలు లేరని, పలు కారణాలతో మూతబడింది. గత ఐదు రోజులుగా బడిబాటలో భాగంగా గ్రామంలోని తల్లిదండ్రులు, మహిళా సమాఖ్య సభ్యులు, ప్రముఖులతో మాట్లాడి గురువారం పాఠశాలను తిరిగి పునః ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర పరీక్షల సంచాలకులు కృష్ణారావు, జిల్లా అధికారి రంగనాథ్‌స్వామి, మండల విద్యాధికారి వెంకటరాములు, మాజీ ఎంపిటిసి కృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వ బడులు మళ్ళీ ఈ విధంగా తెరుచుకోవడం చాలా అభినందనీయమన్నారు. దీనిని కొనసాగించడానికి అందరూ సహకరించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, దుస్తులను అందజేశారు.

### విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ

**మర్కుక్, జూన్ 12 (ప్రభాతవార్త):** మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం రాష్ట్ర సంచాలకులు కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, ప్రతి విద్యార్థికి ఒక జత యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పునఃప్రారంభం రోజే విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో బడీడు పిల్లలను బడిలో చేర్పేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు భూజాత, వందన, రమేష్, పద్మారెడ్డి, రమణారావు, గణేష్, సిద్ధయ్య, పీఈటీ స్వామి, సిఆర్‌పి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 12, ప్రభాతవార్త :** గ్రామంలో అనాది కాలంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని అక్బర్‌పేటభూంపల్లి తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డికి గ్రామ మాజీ సర్పంచ్ బండమీది బాలమణీ మల్లయ్య, గ్రామ ప్రజలు అభ్యర్థించారు. భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని బోప్పాపూర్ గ్రామంలో మండల తహశీల్దార్ మల్లి కార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ని శాలువాతో గ్రామ మాజీ సర్పంచ్ బండమీది బాలమణీ మల్లయ్య, గ్రామ ప్రజలు సన్మానించారు. గ్రామంలో భూ సమస్యలు ఉన్న రైతులు తమ విన్నతులను రెవెన్యూ సిబ్బందికి అందించారు. అలాగే గ్రామంలో అనాది కాలంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరానికి కృషి చేయాలని, గ్రామంలో భూమి లేని వారికి భూమిని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గ్రామ ప్రజలకు న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 16న అక్బర్‌పేటభూంపల్లి వారంతపు సంతకు వేలం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 12, ప్రభాతవార్త :** అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి అక్బర్ పేట రోడ్డు యందు నిర్వహించ బడుతున్న వారంతపు సంతకు సంబంధించి తేది 16 .06.2025 రోజున వేలం క్రటించడం జరుగుతుందని ఎంపిడిఓ జైపాల్ రెడ్డి తెలిపారు. ఉదయం 10:30 నుండి సయంత్రం 4 గంటల వరకు గ్రామ పంచాయతీ యందు తైబజార్ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ డివిజనల్ పంచాయతీ అధికారి, సిద్దిపేట గారు ఉత్తర్వుల ప్రకారం వేలం అప్సెట్ ప్రైస్ 65,100 గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొన గలరని కోరారు.

**షరతులు:**

వేలంలో పాల్గొనే వారు మొదటగా రూ. 2000 గ్రామ పంచాయతీలో డిపాజిట్ చేయాలి. వేలం దక్కించుకున్న వారు 50 శాతం అదే రోజున గ్రామ పంచాయతీలో చెల్లించి,మిగిలిన వేలం డబ్బులు 4 విడతల్లో చివరి నాటికి చెల్లించాలి లేనిచో గ్రామ పంచాయతీ ఇట్టి వేలం రద్దు పరచు అధికారం కలదు. వేలం నిర్వహించు సమయంలో ఏదైనకారణాల వలన వేలం రద్దుచేయుటకు గ్రామ పంచాయతీకి అన్ని అధికారాలు కలవు అని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 12, ప్రభాతవార్త :** అక్బర్పేట భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం సపాయి ఎల్లం కొడుకు మరియు కుంట నార్సింలు తల్లి అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న బహుజన మిత్రుల బృందం ఇరువురి కుటుంబాలను గురువారం పరామర్శించారు. వీరి కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఇరువురికుటుంబాలకు క్వీంటల్ బియ్యాన్ని అందించారు.

### సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మిరుదొడ్డి, జూన్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన పోడేటి కనకయ్య అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సిఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.12 వేల చెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొట్టం బైరయ్య,జంగంపల్లి తాజా మాజీ సర్పంచ్ కంచం యాదగిరి పాల్గొన్నారు.

### యజ్ఞ పూజలతో పాఠశాల పునఃప్రారంభం

**సదాశివపేట, జూన్ 12, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురువారం గాయత్రి మాత యజ్ఞం పూజా కార్యక్రమాలు పాఠశాల ప్రధానాచారి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించి 2025-26 విద్యా సంవత్సరానికి శ్రీకారం చుట్టారు. పూజా కార్యక్రమంలో అశోక్ దంపతులు, పాఠశాల అధ్యక్షులు తంగెడుపల్లి లక్ష్మన్ దంపతులు, కార్యదర్శి శరత్‌చంద్ర దంపతులు, కోశాధికారి కృపాకర్ దంపతులు పాల్గొని గాయత్రి మాత యజ్ఞం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అశోక్, సురేందర్, పవన్, శరత్‌చంద్ర, పురం రజినిలు దీప ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి విభాగ సైక్షనిక్ ప్రముఖ్ కోర్పోల్ వెంకట్‌రామిరెడ్డి, పాఠశాల సమితి కార్యదర్శి సురేందర్‌రెడ్డి, గందగె రాజు, వైద్యనాథ్, నాగన్న, నిమ్మయల మల్లేశం, కృపాకర్, సురేందర్‌రెడ్డి, మల్లేశం, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జూలై 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దుబ్బాక, జూన్ 12, ప్రభాతవార్త :** ఎమ్మార్పియస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూలై 7న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎంఎస్‌పి జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ తెలిపారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో ఇస్తారిగల్ల ఎల్లం మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా ఎంఎస్‌పి జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగలు హజరై మాట్టాడారు. నూతన కమిటీలు ఏర్పాటై ఒక సైన్యంలో పద్మశ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమవుదాం అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదగ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎంఆర్‌పియస్ ఉద్యమిస్తుందని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల ఆవశ్యకతను విజయ తీరును దండోరా ఉద్యమం సమాజానికి అందించిన సేవలను వివరించి మాదిగలకు ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎంఆర్‌పియస్ జెండాను జూలై 7 నా ఆవిర్భావ దినోత్స్నవ సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఎగరవేయాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం మండలాల ఇన్చార్జిలను ప్రకటించడం జరిగింది. దుబ్బాక మండల ఇన్చార్జిగా దొమ్మాట జోగయ్య మాదిగను ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎంఎస్‌పి కో ఇన్చార్జి మల్లిగారి యాదగిరి మాదిగ, ఎంఆర్‌పియస్ సిద్దిపేట జిల్లా కో ఇంచార్జ్ ముక్కపల్లి రాజు మాదిగ, అక్బర్‌పేట్ భూంపల్లి మండల అధ్యక్షులు కాకి కొండల మాదిగ, అక్బర్‌పేట్ భూంపల్లి ఎంఎస్‌పి మండల అధ్యక్షులు స్వామి మాదిగ, ఉపాధ్యక్షులు జీడిపల్లి రాజశేఖర్ మాదిగ, బండమీది మల్లయ్య, కృపవరం, శేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత సేవలు.. అభినందనీయం

**నందిగామ, జూన్ 12 ప్రభాతవార్త :**

నందిగామమండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం విజయ కార్డియాక్ మరియు మెటర్నిటీ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేత జినుగుంట్ల నవీన్ గౌడ్ హాజరై విజయ కార్డు యాక్ మరియు మెటర్నరీ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ చందులాల్ రాథోడ్ నిర్వహిస్తున్న వైద్య సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కటిక పోగుల శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సతీష్, రాజలింగం, చీకుర్తి సుదర్శన్, శేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సఖీ కేంద్రం నిర్వహాకులు

## సఖీ సెంటర్‌లో 24 గంటలు సేవలు

**సిద్దిపేట అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో ఆరేళ్ల నుంచి 1535 కేసులు నమోదైనట్లు నిర్వహకులు తెలిపారు. సఖీ కేంద్రం ఆరేళ్ల పూర్తి చేసుకొని 7వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వారు గురువారం విలేకరులతో మాట్లాడారు. 868 గృహ హింస కేసులు, 111 వరకట్నపు, 112 చీటింగ్ లవ్, 144 మిస్సింగ్, కిడ్నాపింగ్, 58 ఫోక్సో, 23 బాల్యవివాహాల కేసులతోపాటు ఇతర కేసులు నమోదైనట్లు వివరించారు. 1387 కేసులు పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు తెలిపారు. 148 కేసులు పరిశీలనలో ఉన్నాయన్నారు.1523 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని కల్పించడంతో పాటు 647 మందికి న్యాయ సలహా, 308 మందికి ప్రభుత్వ అసుపత్రిలో వైద్య సహాయం, 197 పోలీసు సపోర్టు ఇప్పించడం జరిగిందన్నారు. సఖీ కేంద్రంలో 841 మంది తాత్కాలిక వసతిని పొందడంతో పాటు 301 మందికి కిట్టు అందజేయడం జరిగిందన్నారు. సఖీ సెంటర్‌లో 24 గంటలు సేవలు అందించడానికి 13 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. బాధిత స్త్రీ సఖీ సెంటర్‌కు వస్తే తోడుగా ఉంటుందన్నారు.

## ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తాం : ఎంవిఐ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**


ప్రైవేటు స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఎంవిఐ శంకర్ నారాయణ

ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తామని..పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లొద్దాని మోటార్ వెహికల్స్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌నారాయణ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో గురువారం స్కూల్ బస్సులను తనిఖీచేసి వాహనాల పూర్తి డాక్యుమెంట్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంననిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడిపితే శాఖపరంగా చర్యలు తప్పవన్నారు. నిరంతరం స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, బీమా, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో డిటిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి కోలుకోవాలని**

## మల్లన్న సన్నిధిలో గంగరేణు చెట్టుకు ముడుపు


గంగరేణు చెట్టుకు ముడుపు కడుతున్న బిఆర్ఎస్‌వి నాయకులు

**కొమురవెల్లి, జూన్ 12, ప్రభాతవార్త :** మాజీ సిఎం ఫాంహౌస్‌లో గాయపడిన జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని శ్రీకొమురవెల్లి మల్లన్న సన్నిధిలోని గంగరేణుకు చెట్టుకు గురువారం బిఆర్ ఎస్‌వి నాయకులు ముడుపు కట్టారు. యశోధ అసుపత్రిలో చికిత్స పొందు తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకొని ప్రజలకు సేవ చేయాలని స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు ఏర్పుల మహేష్, కొండ శ్రీధర్, గౌటె రవి, గజ్జె వెంకటేష్, ముక్క విరాట్‌బాబు, లింగంపల్లి అజయ్, మ్యాకల రాకేష్ తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీహరిని సత్కరించిన హరికృష్ణ


మంత్రి వాకాటి శ్రీహరిని సన్మానిస్తున్న హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర కేబినెట్‌లో క్రీడలు, పశుసంవర్థకశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకాటి శ్రీహరిని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ హైదారాబాద్‌లో గురువారం మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కారించారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రాష్ట్ర యువజన కార్యదర్శి దాసరి పవన్**

**సిద్దిపేట అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త :** పేదలకు సేవ చేయాలన్న పవన్ కళ్యాణ్ తపనను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని జనసేన పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి దాసరి పవన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కిట్లను పంపిణీ చేసి ఎపిలో డిప్యూటీ సిఎంగా ఏడాది పూర్తిచేసుకోవడంతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎపిలో వంద శాతం విన్నింగ్ స్ట్రైక్ రేట్‌తో గెలిచిన పార్టీ జనసేన పార్టీ ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పట్టుకొమ్మలాన్నారు. సభ్యత నమోదులో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదామన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలకు పార్టీ చీఫ్ రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాను, దేవరాజ్, వెంకట్, హరీష్, కృష్ణ, గొడుగు శివ, భానుచందర్, మల్లేష్, కృష్ణ, పర్శరాములు, సాయి, అఖిల,హరి, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.


జనసేన సభ్యత్వ నమోదు కిట్లను అందిస్తున్న దృశ్యం

# నర్మెటలో ఆయిల్‌ఫామ్ ప్యాక్టరీ నిర్మిస్తాం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

దేశంలో ఎక్కడ లేని విధంగా నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో రూ.350 కోట్లతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని నిర్మించడం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం గోపులాపూర్‌లో గురువారం మాజీఎంపిపి, రైతు బాలమల్లు సాగుచేసిన ఆయిల్ ఫామ్ తోటలో తొలి గెలను కోసి మాట్లాడారు. సిద్దిపేట రైతుల్లో నమ్మకం..స్థిరమైన ఆదాయం కోసమే ఆయిల్‌ఫామ్ సాగు అన్నారు. ఆయిల్‌ఫాం సాగుకు ఎలాంటి ధోకాలేదన్నారు. ఆయిల్‌ఫాంకు రాళ్లవాన వరం, చీడపీడల బాదేలేదన్నారు. అశ్వారావుపేట రైతుల తరహాలో సిద్దిపేట రైతులు అభివృద్ధి చెందాలన్నారు. అయిల్‌ఫాం పంటకు సబ్సిడీలు ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయిల్‌ఫాం సాగుతో స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌ఫాం 30 ఏళ్ల వరకు ఉండడంతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. కేంద్రం ఏడాదిలో లక్ష కోట్ల నూనె గింజలను ఇతర దేశాల నుంచి కొనుగోలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత ఆయిల్‌ఫాం పంటను పట్టించు కోవడం లేదని బిఆర్ఎస్ హయాంలోనే పంట సాగు పెరిగిందన్నారు. రైతులు అయిల్‌ఫాం సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కూర మాణిక్యరెడ్డి, బాలమల్లు తదితరులు ఉన్నారు. అంతకుముందు సిద్దిపేటలో(బిఆర్‌టియు) భారత ట్రేడ్ యూనియన్ నూతన కార్యాలయాన్ని హరీష్‌రావు ప్రారంభించారు. అలాగే సిద్దిపేటలో క్రిస్టియన్ పాస్టర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.


ఆయిల్‌ఫామ్ తోటలో గెలను తీస్తున్న హరీష్‌రావు


వేసవి శిబిరంలో శిక్షణపొందిన చిన్నారులకు సర్టిఫికెట్స్ అందజేసిన దృశ్యం

## చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

**-దేశబోయిని నర్సింలు**

**గజ్వేల్ టౌన్, జూన్ 12 (ప్రభాతవార్త):** చిన్నతనం నుంచే క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డుగ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఐటిసి మైదానంలో నిర్వహించిన క్రికెట్ వేసవికాల శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు బుధవారం దేశబోయిని నర్సింలు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, కోచ్ హరిచంద్రప్రసాద్, మహ్మద్‌ఖాజా పాల్గొన్నారు.

## జిడిఆర్ పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ


తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు

**గజ్వేల్ టౌన్, జూన్ 12 (ప్రభాతవార్త):** తల్లిదండ్రుల ఆనందం, ఐశ్వర్యం అంతా బిడ్డల క్షేమంలోనే ఉన్నాయని, పెంపకంలో తేడాలు ఉండొచ్చు కానీ తల్లిదండ్రుల మమకారంలో వివక్షకు తావు ఉండదని జిడిఆర్ పాఠశాల వ్యవస్థాపకులు విజయలక్ష్మి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం పాఠశాల పునః ప్రారంభం అయిన సందర్భంగా పిల్లలచే వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి నర్సింహారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల దృష్టి బిడ్డలకు వెలుగుదారి పరుస్తుందన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ మాట్లాడుతూ అమ్మ ప్రాణం పోసి రూపమిస్తే ఆ రూపాన్ని తీర్చిదిద్ది వ్యక్తిత్వమిచ్చే శక్తి నాన్నకు మాత్రమే ఉందని అన్నారు. అమృతం దొరికితే పంచుకునేవాళ్ళు దేవతలైతే అదే అమృతం దిరికితే పిల్లలకు పెట్టేవాళ్ళు తల్లిదండ్రులని అన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆట స్థలాన్ని విజయలక్ష్మి నర్సింహారెడ్డి దంపతులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి శిల్పరెడ్డి, కరస్పాండెంట్ మనోజ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం

**-విద్యాశాఖ కమిషనర్ కృష్ణారావు**

**ములుగు, జూన్ 12 (ప్రభాతవార్త):** నాణ్యమైన, గుణాత్మకమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని విద్యాశాఖ కమిషనర్ కృష్ణారావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ములుగు ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి విజయ భాస్కర్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా విద్యాశాఖ పరీక్ష విభాగం ప్రభుత్వ కమిషనర్ కృష్ణారావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రంగనాథ్‌లు హాజరై విద్యార్థులకు నోటుబుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యతో కూడిన అన్ని అర్హతలతో పాటు అనుభవం కలిగి అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారని, ఇలాంటి ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ఉంటారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు ఆలోచన చేసి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని తెలిపారు. అధిక ఫీజులు దండుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలకు పంపించి జేబులు లూటీ చేసుకోవద్దని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుపుతున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయుడు అమర్నాథ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ అందజేత

**కొండపాక, జూన్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీసత్యసాయి సంజీవని అసుపత్రికి గురువారం మొబైల్‌అంబులెన్స్ ఆనంద నిలయం చైర్మన్ రమణచారి సమక్షంలో లయన్స్ క్లబ్ అధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అదర్శ నయన దేవి, సుబ్బలక్ష్మి, కృష్ణకుమారి, సుజాత, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య**

**గజ్వేల్ టౌన్, జూన్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య సూచించారు. వంద రోజుల కార్యక్రమాల్లో భాగంగా గురువారం పిడిచెడ్ రోడ్డులోగల వి-మార్ట్ వద్ద నాలాలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను జెసిబి యంత్రంతో తొలగించారు. అలాగే మున్సిపల్‌లోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను, నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల దోమలు పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల బారిన పడతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం

**కొండపాక, జూన్ 12, ప్రభాతవార్త :** భూ భారతిలో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుడడంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. గురువారం జప్తినాచాంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన సదస్సులోని పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైతుల సంతోషంగా ఉన్నారని తెలిపారు. అయన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ వై. శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతుల నుండి 342 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలున్న రైతులందరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్, అత్మ కమిటీ డైరెక్టర్లు పబ్బోజు వీరబ్రహ్మం, అకారం సరోజ, నాయకులు జాలిగామ నర్సింగరావు, ముస్త్యాల యాదగిరి, ముస్త్యాల మహేందర్, కిషన్, పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన సదస్సు

**కొండపాక, జూన్ 12, ప్రభాతవార్త :** ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం దుద్దెడ పాఠశాలలో సిద్దిపేట జిల్లా కోర్టు న్యాయమూర్తి సూచనల మేరకు హెచ్‌ఎం లక్ష్మి అధ్యక్షత బాలల హక్కుల చట్టాలపై అవగహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో జిల్లా కోర్టు న్యాయ విభాగం అడ్వకేట్ వెంకటేశం బాలల హక్కులు, చట్టాల గురించి వివరించారు. కొద్దిమంది విద్యార్థులకు జరిగిన సంఘటనలను ఉదహరిస్తు తెలియజేశారు. మత్తు మందులు, మాధకద్రావ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

**నర్సాపూర్ రూరల్,జూన్ 12,ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో 2025 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రొ. జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అందజేశారు. ఈసందర్భంగా ఆందజనేయులుగౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తూ, విద్య కి పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగానే గత ప్రభుత్వం లాగా నిర్లక్ష్యం చేయకుండా మొట్టమొదటిసారి ప్రభుత్వ పాఠశాలల ప్రారంభ దినం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ అందజేసి మార్పునకు ముందడుగు పడిందన్నారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను మొదటి స్థానంలో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ ప్రధానకార్యదర్శి మహేష్‌గౌడ్, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొనారు.

## గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

**ములుగు, జూన్ 12 (ప్రభాతవార్త):** చెరువులో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైన సంఘటన మండల పరిధిలోని కొట్యాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...గురువారం ములుగు మండలం కొట్యాల గ్రామ శివారులో ఉన్న చెరువులో ఒక వృద్ధుడి మృతదేహం తేలడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కారు

**బెజ్జంకి, జూన్ 12, ప్రభాతవార్త :** రైతులను కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విస్మరిస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావాస్తున్న రైతులకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. ఎన్నికల సమయంలో చేతగానీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే పట్టించు కోవడం లేదన్నారు. మండలంలో రైతులు పొద్దు తిరుగుడు పంట అమ్ముకొని నెలలు గడుస్తున్నా నేటికి డబ్బులు రాలేదన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇళ్ల మంజూరుకు నగదు వసూలు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో సైతం అన్ని అవకతవకలే ఉన్నాయన్నారు. అర్హులైనవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, భూస్వాములకు, ఆర్థికంగా ఉన్న వారికే మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇళ్ల మంజూరుకు నగదును వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. గూడులేని పేదలకు గూడు అందేలా



చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలను అరికట్టకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

సమావేశంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, తిరుపతి, రాజయ్య, సంజీవరెడ్డి, రాజు, మహేందర్‌రెడ్డి, అయిలయ్యయాదవ్, లక్ష్మారెడ్డి, నరేష్, శేఖర్, మోహన్, తిరుపతి, శంకర్‌బాబు, రాజేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.


చౌటపల్లిలో ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోస్తున్న దృశ్యం

## ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే ఇచ్చాం : పులికాశి రమేష్

**హుస్నాబాద్ రూరల్ /అక్కన్నపేట, జూన్ 12, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో చౌటపల్లి గ్రామంలో అనర్హులకు కాకుండా అర్హులకే ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పులికాశి రమేష్ స్పష్టం చేశారు. గురువారం ప్రభాతవార్తలో అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లా అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ, పంచాయతీ కార్యదర్శి, ఉన్నతాధికారుల నేతృత్వంలోనే లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఈ ఇండ్లకు సంబంధించిన అర్హుల జాబితా తీర్మాణాన్ని ప్రభాతవార్తకు అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో 100 శాతం అర్హులకే ఇచ్చామని అందులో ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారితో పాటు వితంతులు, నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఉన్నారన్నారు. ఇండ్ల కేటాయింపులో లబ్దిదారుల నుండి ఎలాంటి డబ్బులు వసూళ్లు చేయలేదని ఒక వేళ డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్దంగా ఉన్నామన్నారు. కొంత మంది కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కోవర్టులుగా పని చేస్తూ గ్రామానికి చెందిన కొంత మందితో కలసి పార్టీకి, పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని వారిపై మంత్రికి ఫిర్యాదు చేసి త్వరలోనే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎబివిపి నగర కార్యదర్శిగా చరణ్


ఎబివిపి ముఖ్య కార్యకర్తలు

**హుస్నాబాద్ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం పట్టణంలో నిర్వహించారు. సమావేశానికి మెదక్, సిద్దిపేట జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన నగర కార్యదర్శిగా భీమగోని చరణ్, ఉపాధ్యక్షులుగా రాహుల్, సంయుక్త కార్యదర్శిగా అంజి, రాహుల్, ఎస్ఎఫ్‌డి ఇంచార్జీగా రుత్విక్, ఎస్ఎఫ్ఎస్ ఇంచార్జీగా పూర్ణచందర్, సోల్ మీడియా భాను ప్రసాద్, కళావతి, కన్వీనర్‌గా త్రిషతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్యతో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**కొమురవెల్లి, జూన్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పాఠశాల పున: ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, టెస్ట్‌బుక్స్, యూనిఫామ్, ఐడి కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంఈవో,హెచ్‌ఎం, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అది శ్రీనివాస్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**చిన్నకోడూరు, జూన్ 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ విఫ్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు అంకర్ మధు పార్టీ అధిష్టానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు మంత్రి పదవి కేటాయించాలన్నారు. ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. బిసి సామాజిక వర్గం నుంచి బలమైన నాయకుడిగా ఆది శ్రీనివాస్ ఉన్నారని తెలిపారు.

## విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

**చిన్నకోడూరు, జూన్ 12, ప్రభాతవార్త :** చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని కోరుతు గురువారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావుకు ప్రిన్సిపాల్ వినతిపత్రం అందజేశారు. కళాశాలలో అడ్మిషన్ పొందే బిసి, ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తే కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుందన్నారు. బిసి, ఎస్సీ హాస్టళ్లలో విద్యార్థులకు వసతి కల్పించాల న్నారు. అనంతరం కళాశాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కళాశాలలో ఫలితాలపై హరీష్‌రావు సంతృప్తి వ్యక్తం చేశారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా బారు అరవింద్

**గజ్వేల్, జూన్ 12 (ప్రభాతవార్త):** బిజెపి గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని దాతర్‌పల్లి గ్రామానికి చెందిన బారు అరవింద్‌ను నియమించారు. ఈ సందర్భంగా బారు అరవింద్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, మండలంలోని గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తానన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్, గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ బడులకు వద్దు

**-డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు**

**గజ్వేల్, జూన్ 12 (ప్రభాతవార్త):** ప్రభుత్వ బడులను రక్షించుకుందామని, ప్రైవేట్ బడులకు తమ పిల్లలను పంపించవద్దని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ మండల పరిధిలోని బెజుగామ గ్రామంలో గురువారం ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులందరూ బడిబాటలో భవిష్యత్తు మార్చుకోవాలన్నారు. సంవత్సరానికి సంవత్సరానికి మధ్య ప్రభుత్వ పాఠశాలల్లో పెద్దపెద్ద భవనాలు తప్ప అందులో విద్యార్థులు లేని స్థితి ఉందన్నారు. ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ బడులు వద్దు అనే నినాదంతో ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉచితంగా అందుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపి సంవత్సరానికి రూ.50వేల నుండి రూ.లక్ష వరకు వృధా చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం లాభార్జనే ధ్యేయం పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం కార్పొరేట్ విద్య తరహాలో విద్యను అందిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో బ్యాగరి వేణు


విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందచేస్తున్న డీఈఓ రాధాకిషన్

## విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ

**అల్లాదుర్గం, జూన్ 12, ప్రభాతవార్త:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాల్లోనే ఉందని జిల్లావిద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండల పరిధిలోని ముస్లాపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ముస్లాపూర్, బహిరన్‌దిబ్బ, బర్లిపూర్, ముస్లాపూర్ గిరిజన తండాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యను బోధిస్తారని, విద్యార్థులకు చదువుతోపాటు పుస్తకాలు, డ్రెస్సులు, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తారని గుర్తు చేశారు. సమావేశానికి మంత్ర ఫౌండేషన్ బాధ్యులు నిక్షిత్, హనిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయగౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు రమేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడి కార్యకర్తలు, పాఠశాల ఏఏపిసి చైర్మన్ అనురాధా, ఉపాధ్యాయులు జనార్దన్, సంజీవయ్య, దీన, అంజనేయులు, అరుణ, రాజశేఖరం,రుక్మిణి, సంతోష్, శ్రీకాంత్, క్రాంతి, రాధిక, దేవానంద్, యాదయ్య, జయమ్మ, సంధ్యారాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలి


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు మహిళలు

**గుమ్మడిదల, జూన్ 12 (ప్రభాతవార్త):** ప్యారానగర్ డంపింగ్ యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం అన్యాయమని నల్లవల్లి రైతు జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామ శివారులో ఏర్పాటు కాబోతున్న డంపింగ్ యార్డును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహా రదీక్షలు గురువారం 128వ రోజుకు చేరుకున్నాయి. అనుమతులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. జేఏసీ నాయకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ముర్తుజాపూర్‌లో మంజూరు పత్రాలు పంపిణీ


ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి

**న్యాల్‌కల్, జూన్ 12, ప్రభాతవార్త:** మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికి మంజూరువుతాయని డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ మడపతి సిద్దలింగయ్యస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని ముర్తుజా పూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన 6 గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి కట్టిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజచేసి పనులకు శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అజుమొద్దీన్, పంచాయతీకార్యదర్శి నరేష్‌కుమార్, నాయకుడు రాములు, రమేష్ పాటిల్, ఫయ్యుమ్, సల్మాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు


దోమడుగులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్

**గుమ్మడిదల, జూన్ 12(ప్రభాతవార్త) :** భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తహసీల్దార్ పరమేశం అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు వార్డులో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం రైతులకు ఒక వరంలాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాలకి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అనుగుణంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొన్ని సంవత్సరాల భూ సమస్యను పరిష్కారం దిశగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని రైతుల సమస్యలు త్వరలో తీరబోతున్నాయని ఆశభావం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, బాలుగౌడ్, బాల్‌రెడ్డి, స్వేచ్ఛరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు : ఏడిఎ

**మనూర్, జూన్ 12, ప్రభాతవార్త:**

ఫర్టిలైజర్ డీలర్లు ఎరువులు, విత్తనాలు అమ్మే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడిఎ నూతన్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన మనూర్‌లోని రైతువేదికలో మండల ఫర్టిలైజర్ డీలర్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నూతన్ కుమార్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకు రైతులకు ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. గడువు దాటిన ఎరువులు, విత్తనాలను ఎట్టి పరిస్థితిలోనే అమ్మరాదని, దుకాణాల్లో సైతం నిల్వ ఉంచకూడదన్నారు. కార్యక్రమంలో ఏఓ మహేష్ చౌహాన్, ఏఈఓ సంగమేష్, డీలర్లు మారుతి, జీపాల్‌రెడ్డి, శంకర్, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, పవన్ రాజయ్యస్వామి పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, జూన్ 12, ప్రభాతవార్త:** భూ భారతి చట్టంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దామర్‌గిద్దలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులు కష్టలకు, నష్టాలకు గురయ్యారని, ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి చేసిన హామీ మేరకు భూభారతి చట్టం తీసుకువచ్చి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. గతంలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉండేది కాదని, భూ భారతి చట్టంతో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ధరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి పండరీనాథ్ పాటిల్, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్, వజీ సర్పంచ్ అనిల్‌పాటిల్, నాయకులు రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ

**నాగల్‌గిద్ద, జూన్ 12, ప్రభాతవార్త:** విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఔదత్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ఏకరూప దుస్తువులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్‌ఎస్ హయాంలో ఏనాడు విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజు డ్రెస్సులు, పుస్తకాలు అందించిన దాఖలాలుల లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రీ ప్రైమరీ (నర్సరీ), ఎల్‌కెజి, యుకెజి తరగతులను ఈ విద్యా సంవత్సరం నుంచిపలు పాఠశాలల్లో ప్రారంభిస్తోందని, తరువాత అన్ని పాఠశాలల్లో ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ....**

మండల పరిధిలోని ఔదత్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ, ఎంపిడిఓ మహేష్‌కుమార్, కారముంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లబ్దిదారులు పాల్గొన్నారు.


మంత్రి వాకాటి శ్రీహరిని సన్మానిస్తున్న సెట్విన్ చైర్మన గిరిధర్‌రెడ్డి

## మంత్రిని మర్యాద పూర్వకంగా కలుసుకున్న గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర స్పోర్ట్స్, యువజన, పశు సంవర్ధక శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరిని గురువారం రాష్ట్ర సెట్విర్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిధర్‌రెడ్డితో పాటు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనరెడ్డి, రాష్ట్ర సెట్విన్ ఎండి వేణుగోపాల్‌రావు, ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భూ భారతిని సద్వినియోగం చేసుకోండి : తహసీల్దార్


బొబ్బిలిగామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

**సదాశివపేట, జూన్ 12, ప్రభాతవార్త:** భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సరస్వతి సూచించారు. గురువారం మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో తహసీల్దార్ పాల్గొని రైతులు అందచేసిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెజిబివిలో నైట్ వాచ్మెన్‌పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దశంకరంపేట, జూన్ 12, ప్రభాతవార్త :** పెద్దశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మహిళ నైట్ వాచ్ మెన్ పోస్ట్ కు ఈనెల 16 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కెజిబీవీ ప్రిన్సిపాల్ విజయ గురువారం తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన మహిళలు తమ పూర్తి బయోడేటాతో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. అర్హులైన వారు వెంటనే పెద్ద శంకరంపేటలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో తమకు దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు..

## రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 12, ప్రభాతవార్త :** రామాయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో కొత్త పట్టా పాస్ బుక్‌లు కలిగిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తుచేసుకోవాలని గురువారం ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. గురువారం పలువురు రైతులనుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేగుంట, రామాయంపేట, నార్సింగి, నిజాంపేట మండలాలలో 910 కొత్త పట్టాపాస్ బుక్‌లు కలిగిన అన్నదాతలు ఉన్నారని పేర్కొన్నారు. వారు వ్యవసాయ కార్యాలయంలో ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట ,జూన్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రోహిత్‌రావ్ అన్నారు. చిన్న శంకరంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకో వడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందన్నారు. ఆంగ్ల మాద్యమంలో బోధించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంఈవో పుష్పవేణి,ప్రధానోపాధ్యాయులు దీప్లా, ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచయ్యలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి,ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి క్రరె పోచయ్య, బాలరాజు వినయ్, రతన్, నవీన్, కిషన్, సునీత, వాణి, పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేస్తున్న ఎఎంసి చైర్మన్ సుధాకర్‌రెడ్డి

## అల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**మునిపల్లి, జూన్ 12(ప్రభాతవార్త):** మునిపల్లి మండలం అల్లాపూర్‌లో గురువారం నాడు మార్కెట్‌కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇదిరమ్మ ఇళ్లు మంజూరి అవుతాయన్నారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇళ్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి విడతల వారిగా బిల్లులు చెల్లించబడుతాయన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్‌కుమార్,మాజీ ఎంపిపి రాంరెడ్డి, నాయకులు శంకరయ్య, విఠల్‌రెడ్డి, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగా పుస్తకావిష్కరణ


యోగపై పుస్తకావిష్కరణ చేస్తున్న నరసింహారెడ్డి

**చిన్నశంకరంపేట, జూన్ 12, ప్రభాతవార్త:** మండల పరిధి మడూర్ జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు డా. అల్లి నరేష్ రచించిన యోగ పుస్తకాన్ని గురువారం భాగ్యనగరంలో పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నర్సింహారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించినట్లు మడూర్ జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి తెలిపారు. యోగ జ్ఞానం ఒక మార్గం ఒక చైతన్యం ఒక ఆధ్యాత్మికం ఒక వైద్యం ఒక శాస్త్రబద్ధమైన జీవన విధానం లాంటిదని నరసింహారెడ్డి అన్నారు. ఈ పుస్తకంలో ప్రాణాయామం, ఆసనాలు క్రియలు గురించి వివరించినట్లు పుస్తక రచయిత అల్లి నరేష్ తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ హర్షం వ్యక్తం చేశారు. యోగ పుస్తకం ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు మడుగు పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, శ్రీనివాస్, ప్రమోద్, నరేందర్, శ్రావణ్ కుమార్లు పాల్గొన్నారు.

## భూ సమస్యలు భూ భారతితో పరిష్కారం

**చిన్నశంకరంపేట, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్‌వోఆర్ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. గురువారం నాడు మండల పరిధి గవ్వలపల్లిలో నిర్వహించిన భూ భారతి సదస్సును పరిశీలించారు. రైతుల వద్ద నుండి తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ మన్నన్‌కు సూచించారు. ఈ భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రైవేట్‌కు దీటుగా సర్కారు విద్య : ఎంఇవో

**చిన్నశంకరంపేట, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన అందుతుందని మండల విద్యాధికారి పుష్పవేణి అన్నారు. గురువారం చిన్నశంకరంపేట మండల పరిధి మిర్జాపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆమె విద్యార్థులకు ఏకరూప దుస్తులను,పుస్తకాలను అందించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను, సాధించిన ప్రగతిని వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు.పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు ఇతర సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో అందుతున్నాయని వాటిని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

**పటాన్‌చెరు,జూన్ 12,ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ కాలనీలో రెండు రోజులుగా పడివున్న ఓ వ్యక్తిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విచారణలో ఆ వ్యక్తి బిక్షాటన చేస్తూ జీవించేవాడిగా గుర్తించారు. వెంటనే అతడిని స్థానిక పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ పోస్టుమార్టం అనంతరం అతనికి అంత్యక్రియలు యండిఆర్ పౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు ఆర్థిక సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు.

# రూ. 97 లక్షలతో సండే మార్కెట్‌లో రోడ్డు విస్తరణ : కార్పొరేటర్

**రామచంద్రాపురం, జూన్ 12, ప్రభాతవార్త:**

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్‌రూట్‌లో రూ.97 లక్షలతో రోడ్డు విస్తరణకు గురువారం కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. రోడ్డు విస్తరణకు నిధులు మంజూరైనందున వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో సండే మార్కెట్‌లో కార్పొరేటర్ పర్యటించి 10 మీటర్లకు తగ్గకుండా రోడ్డు వేయాలని సూచించారు.

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్**

శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ బస్ రోడ్డులోని మండల్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ నుంచి ఈఎస్సై రోడ్డు వరకు 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం పనులను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బస్తీ వాసులతో కలిసి పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. నాణ్యత పరంగా నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్‌ను



అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

ఆదేశించారు. సెంటర్ డ్రైనేజీ పూర్తి కాగానే చుట్టుపక్కల గృహ వాసులు వెంటనే తమ ఇంటర్నల్ లైన్ మెయిన్ లైన్‌లోకి కలుపుకోవాని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి డైరెక్టర్ కవలి నగేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్, కాంగ్రెస్ నాయకులు పీటర్, రాంజీ, ఎల్వర్తి మల్లేష్, బైకన్ నవీన్ యాదవ్, రమేష్, హన్మంతు, నర్సింహా పాల్గొన్నారు.

## ఘనంగా 7వ వారం జాతర ఉత్సవాలు

**మనూర్, జూన్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి నిత్యం భక్తులచే పూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ 7వ వార జాతర ఉత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగాయి. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి(ఉమ్మడి మెదక్ జిల్లా, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్) భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ఆలయ పూజారులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్య, ప్రవీణ్‌స్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఎస్ఐ శంకరయ్య తన సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తా

### -బిఆర్‌ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 12, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిదిలోని మాధారం గ్రామంలో33 అడుగుల శ్రీ పంచముఖి ఆంజనేయస్వామ విగ్రహం ఏర్పాటుకు బిఆర్‌ఎస్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి తన వంతుగా 1లక్ష 16వేల రూపాయలను అందచేస్తానని ఆలయ కమిటీ బాధ్యులకు సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన రచనల ద్వార సేవ చేసిన తెలంగాణ రచయిత, గాయకులు, కవి మెట్టుపల్లి సురేందర్ ఆదర్శ్‌రెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకోగా సురేందర్‌ను ఆదర్శ్‌రెడ్డి శాలువాతో సత్కరించారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి : డిఇవో

**టేక్మాల్, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం విద్యాభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చిస్తుందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. గురువారం టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సంకల్పించిందన్నారు. తల్లిదండ్రులు నాణ్యమైన విద్యకై ప్రభుత్వ విద్యాసంస్థలనే వినియోగించుకోవాలన్నారు. బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని బడిబాట పట్టించేందుకు తల్లిదండ్రులు, గ్రామస్థులు కృషి చేయలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మండల విద్యాధికారి సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు. స్వప్న,లతా, నాగరాణి, దశరథ్, కృష్ణ, మౌలానా, సాజీద్ పాఠశాల చైర్మన్ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే

**మనూర్, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకుంటారని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మైకోడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శెట్కార్ రాజశేఖర్, ఎంపిడిఓ హైమద్ హుస్సేన్, బోరంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అక్బర్, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**సిర్గాపూర్, జూన్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. క్రమ శిక్షణతో విద్యను అందుకుని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివాజీరావు, ఉపాధ్యాయులు రహీం, వెంకట్, తుకారం, గోపాల్‌రెడ్డి, సంతోష్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య : డిఇవో

**పాపన్నపేట, జూన్ 12, ప్రభాతవార్త :** అన్ని రకాల సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం, సుశిక్షులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతున్న ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లల్ని జాయిన్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. ఆయన గురువారం రోజు పాపన్నపేట మండల పరిధిలోని గాజుల గూడెం పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన నూతనంగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు, గాజుల గూడెం ప్రధానోపాధ్యాయులు సాయి శ్రీ పాఠశాల అభివృద్ధికి యేనలేని కృషి చేస్తున్నారని అభినందించారు. ఆ పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తుల కృషితోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు గ్రామస్తులు సహకరించాల్సిందిగా డిఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి సిరి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,వేణు గోపాల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

**సిర్గాపూర్, జూన్ 12, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీ వరకు కొత్త పట్టా పాసుపుస్తకాలు అందుకున్న అన్నదాతలు రైతు భరోసా కోసం ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ తెలిపారు. ఈ నెల 29వ తారీఖు వరకు ధరఖాస్తులు చేసుకుంటే రైతు భరోసాను అందుకుంటారన్నారు. రైతులు తమ పట్టాపాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్ పత్రాలతో ధరఖాస్తు పత్రాన్ని పూర్తి చేసి స్థాని ఎఈఓలకు అందచేయాలన్నారు.

## కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్

**పుల్‌కల్, జూన్ 12, ప్రభాతవార్త:** కురుమ సంఘం అధ్యక్షుడిగా మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పడమటి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన పుల్‌కల్‌లో గురువారం కురుమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించగా మండంలోని ఆయా గ్రామాలకు చెందిన కురుమ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు హాజరై మండల కమిటిని ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షులు రమేష్‌ను రెండవ మారు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చిట్కుల రాజు (మిన్‌పూర్), ప్రధాన కార్యదర్శిగా దస్తయ్య(సింగూరు)లను ఎన్నుకున్నారు. గొల్ల కుర్మలు రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తామని, గొల్ల కురుమల ఇండ్లలోని బడిఈడు చిన్నారి విద్యను అందుకునేలా కుటుంబ సభ్యులు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అమ్మల నీవన్ కురుమ, సంఘం నియోజకవర్గ యువత అధ్యక్షులు ఇందూరి మోహన్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు అత్కూరి రవీందర్, మాజీ అధ్యక్షులు ముత్తగారి నర్సింలు, నాయకులు గొల్ల బాబయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ బేలూరి సంగయ్య పాల్గొన్నారు.

### అశోక్ సింగల్ శిశుమందిర్ లో..

## గాయత్రి యజ్ఞం, సరస్వతి పూజ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 12, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ అశోక్ సింగల్ శిశు మందిర్ పాఠశాలలో గాయత్రి యజ్ఞం జరిగింది. పాఠశాల పునః ప్రారంభ సందర్భంగా గురువారం సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శిశుమందిర్ ప్రధాన ఆచార్యులు కవిత మాట్లాడుతూ ఈయేడు నుంచి డిజిటల్ క్లాసులు జరుగుతాయని పేర్కొన్నారు. శిశు మందిర్ ప్రారంభించిన కొన్నాళ్లలోనే ప్రధానాచార్యులు కవిత ఎంతో కృషి చేస్తూ పిల్లలను పెంచే స్థాయికి తీసుకువచ్చారు. నాణ్యమైన విద్య అందిస్తూనే మరో ప్రక్క పిల్లలకు ఆట వస్తువులతో ఆటపాటల్లో ముంచెత్తుతున్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు గంగం శ్రీను, ఏనిశెట్టి రమణ, మైలవరం రుచిత, వంగరి శ్రీశైలం, దారం శంకర్, రఘుపతి గౌడ్, ఏలూరి పండరినాథ్, మహేష్, చిలుక రమాకాంత్, రజిత ఉన్నారు.

## వైద్య బృందం ఆధ్వర్యంలో వాకథాన్

**సిద్దిపేట అర్బన్, జూన్ 12,ప్రభాతవార్త :** నేషనల్ సర్జన్స్ వీక్ ఈనెల 9 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం సిద్దిపేటలో సురభి మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో డాక్టర్స్, మెడికల్ సిబ్బంది వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట బిజెఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ రఫీ, సర్జరీ ప్రొ॥ ఐలయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిద్దిపేట అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, జనరల్ సర్జరీ విభాగం డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.